## ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఎంతోకీలకం

వంగూరు, ఏప్రిల్ 13 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తెలంగాణ ప్రజలకు ఎంతో కీలకమని కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సురేందర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే రాష్ట్రానికి ఒరిగేదేమి లేదన్నారు. బీఆర్ఎస్‌కు ఓటేసి వారిని గెలిపిస్తే పార్లమెంట్లో తెలంగాణ గళం గట్టిగా వినిపించి పెండింగ్ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. కాంగ్రెస్,బీజేపీలకు ఓటేస్తే వారు ఢిల్లీ పెద్దలకు ఊడిగం చేస్తూ రాష్ట్ర సమస్యలను ఏ మాత్రం పట్టించుకోరన్నారు. ఆర్ఎస్పీని గెలిపిస్తే సమస్యలను పార్లమెంట్‌లో గట్టిగావిని పిస్తారన్నారు.

## కూలీలకు బిల్లులు చెల్లించాలి

చారకొండ, ఏప్రిల్ 13 : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు బిల్లులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి అన్నారు. శనివారం మండలకేంద్రంతోపాటు మర్రిపల్లిలో ఉపాధిహామీ కూలీల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలు ఎర్రటెండలో పనులు చేస్తున్న కూలీలకు బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కూలీలకు గత నెల నుంచి పనులు చేస్తున్నా నేటి వరకు బిల్లులు చెల్లించలేదన్నారు.

## ప్రజా పాలన అందిస్తాం..

- ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ ఏప్రిల్ 13 : ప్రజా పాలన తమ పార్టీ ఏకైక లక్ష్యమని కాంగ్రెస్ ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి,ఎంపీ అభ్యర్థి మల్లురవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే ఈ ప్రాంతం ఉండే విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ నాయకులు మట్ట వెంకటయ్యగౌడ్, భూపతిరెడ్డి, రషీద్ ఇతర నాయకులుఉ న్నారు.

## జంతువుల రక్షణ బాధ్యత ప్రతిఒక్కరిది

ప్రజలకుఅవ గాహనకల్పి స్తున్న సిబ్బంది

బిజినేపల్లి, ఏప్రిల్ 13: ఆటవీ జంతువుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఫర్వేజ్ అహ్మద్ అన్నారు. మండలంలోని గంగారం ఫారెస్ట్ సమీపంలోని కిమ్యాతండాలో శనివారం సాయంత్రం చిరుత పులుల సంచారంతో ఆందోళన చెందవద్దని స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగారం పారెస్ట్‌లో జింకలు, అడవి పందులు ఉండడంతోనే ఘణపూర్ అడవి నుంచి చిరుతలు వచ్చాయని అన్నారు. చిరుత పులులు సంచారంతో అటవీ అభివృద్ధి చెంది ఈ ప్రాంత పర్యావరణంలో సానుకూలమైన మార్పులు వస్తాయన్నారు. అలాగే జంతువుల ప్రాణాలకు హాని కల్గిస్తే అటవీచట్టం ప్రకారం శిక్షార్హులవుతారన్నారు. అవసరమైతే బోన్లు ఏర్పాటు చేసి చిరుతలను బంధించి నల్లమల అటవీ ప్రాంతంలో వదిలే ఏర్పాట్లు చేసేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం వైల్డ్ లైఫ్ రిస్క్ టీంతో కలిసి వాహనంలో రాత్రికి బస చేసి చిరుతల కదలికలను పరిశీలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఈ చంటి, బీట్ ఆఫీసర్లు మోహన్, ప్రవీన, వైల్డ్ లైఫ్ రిస్క్ టీం సభ్యులు బయోలజిస్ట్ రవికాంత్, అసిస్టెంట్ బాలస్వామి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలపై అప్రమత్తమే ప్రదానం

పోస్టర్లనుఆ విష్కరిస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

- సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేసుకోవాలి
- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 13: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి కాంప్లెక్స్, పాఠశాల భవనాలు, ఇతర వ్యాపార సముదాయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా వేసవిలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయని, ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అగ్ని మాపకశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మద్యంతాగి వాహనాలు నడిపితే జైలుశిక్షే: ఎస్పీ**

మద్యంతాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కల్వకుర్తి పరిసర ప్రాంతాల్లో మద్యంతాగి వాహనాలు నడిపిన ఇద్దరికి కల్వకుర్తి న్యాయమూర్తి కావ్య శుక్రవారం జైలుశిక్ష విధించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఇందుకుగానూ కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డిని అభినందిస్తునట్లు పేర్కొన్నారు. జిల్లాలో మద్యంతాగి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదుచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2022 నుంచి ఇప్పటివరకు మద్యం సేవించి వాహనాలు నడిపిన 14 మందికి జై లుశిక్ష పడినట్లు తెలిపారు. 2022లో ఎనిమి ది మంది, 2023లో నలుగురు, 2024లో ఇద్దరు చొప్పున శిక్ష పడిందన్నారు. మద్యంతాగి వాహనాలు నడివితే జైలుశిక్ష వేస్తారని ఎస్పీ హెచ్చరించారు.

# ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ

సమావేశంలో మాట్లాడుతున్నసీ పీఎంరా ష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 13: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు పేద ప్రజల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోలేదన్నారు. ఆర్ఎస్ఎస్ మనువాద ఎజెండా అమలు చేస్తూ దేశంలో కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుతోందన్నారు. ప్రభుత్వ సంస్థలను అంబానీ, ఆదానీలకు ఒక్కొక్కటిగా అప్పజెప్తూ కార్పొరేట్ పాలనకు దాసోహమైన ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అన్ని విధాలుగా నాశనం చేశారన్నారు. ఆయనకు వ్యతిరేకంగా ఉన్న పార్టీల నాయకులపై ఈడీ, సీబీఐ ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలతో దాడులు చేయిస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేక బీజేపీ తిరిగి అధికారంలోకి రాకుండా ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రగతిశీల పార్టీలు ఏకమై అడ్డుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు, ఆర్.శ్రీనివాస్, దేశ్యానాయక్, ఆంజనేయులు, జిల్లా నాయకులు మల్లేశ్, శ్రీనివాస్, నర్సింహ, శంకర్‌నాయక్, ఈశ్వర్, శివవర్మ, అశోక్, కాశన్న ఏపీ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం

తాండ్రగేట్‌వద్ద జాతీయర హదారినిప రిశీలిస్తున్నఎన్ హెచ్‌కన్సల్టెన్స్ గంగాధర్

కల్వకుర్తి, ఏప్రిల్ 13 : మండలంలోని తాండ్ర గ్రామ గేట్ వద్ద కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిని శనివారం కన్సల్టెన్స్ అధికారి గంగాధర్ బృందం పరిశీలించారు. తాండ్ర నుంచి కొండారెడ్డిపల్లి గేట్ వరకు తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న విషయాలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఎన్‌హెచ్ రోడ్డు స్థితిగతులను తెలుసుకునేందుకు అధికారుల బృందం పర్యటించిందన్నారు. ప్రమాదాల నివారణకు బారికేడ్లను తాండ్ర, కొండారెడ్డిపల్లి గేట్‌ల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లింక్ సిగ్నల్స్, వైట్‌లైన్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా నివేదిక పంపిస్తామని గంగాధర్ తెలిపారు. ఎన్‌హెచ్‌కు ఇరువైపులా ఉన్న కంపచెట్లను, కరెంటు స్తంభాలు, ప్రహరీ గోడలతో పాటు కొండారెడ్డిపల్లి గేట్ వద్ద ఉన్న పండ్లు విక్రయించే గదిని తొలగించాలని సూచించారు. నాలుగు లైన్ల రోడ్డుకు సైతం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని ఆయన వివరించారు. ప్రస్తుతానికి కొన్ని చర్యలు చేపట్టి వాహనాల వేగం తగ్గించే విధంగా ప్రయత్నాలు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్

- డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

రక్తదానశి బిరాన్ని ప్రారంభిస్తున్నడీ ఎంహెచ్‌వో

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 13 : బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని జిల్లా వైద్యాధికారి సు ధాకర్ లాల్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శనివారం మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం, సైనిక్‌దళ్ జిల్లాశాఖ సంయుక్తంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శస్త్రచికిత్సలకు అవసరమైన రక్తంకోసం ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి వెంకటపతి, గౌరవాధ్యక్షుడు ప్రభాకర్, కోటేశ్వర్ పాల్గొన్నారు.

**గోడ పత్రికలు విడుదల**

లింగాల, ఏప్రిల్ 13: మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో శనివారం మాల ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకల గోడ పత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు అరుణ్‌కుమార్, నాయకులు బాలస్వామి, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

కోడేరు, ఏప్రిల్ 13: మండలంలోని బాడుగదిన్నెలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించనున్నట్లు అంబేద్కర్ ఉత్సవ కమిటీ నాయకులు బైరపోగు బాలపీరు, కృష్ణ శనివారం ప్రకటనలో తెలిపారు.

**ఘనంగా అంబేద్కర్ జయంతి**

తాడూరు, ఏప్రిల్ 13 : మండలంలోని సిర్సవాడ ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు అంబేద్కర్ జయంతి**

అచ్చంపేట, ఏప్రిల్ 13: అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ప్రకటనలో తెలిపారు. వేడుకలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరుకానున్నారని తెలిపారు.

**గంగారంలో..**

బిజినేపల్లి, ఏప్రిల్ 13: మండలంలోని గంగారం ఉన్నత పాఠశాలలో శనివారం అంబేద్కర్ జయంతి జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు రాజారాం ప్రకాశ్, రాజప్ప, మహమ్మద్, రమాదేవి, ఊర్మిళ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటిగుంతలో పడి విద్యార్థి మృతి

బిజినేపల్లి, ఏప్రిల్ 13: నీటి గుంతలో పడి ఓ విద్యార్థి మృతిచెందిన ఘటన మండలంలోని వట్టెం గ్రామ శివారులో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు బిజినేపల్లి మండలం బరుసుగడ్డ తండా పంచాయతీ పరిధిలోని ఇప్పల తండాకు చెందిన ఆంజనేయులు, జ్యోతి దంపతుల కుమారుడు లక్ష్మణ్ నాయక్(18) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. శనివారం స్నేహితులతో కలిసి వట్టెం సమీపంలోని వెంకటాద్రి రిజర్వాయర్లో నీటిగుంతలో ఈత కొట్టడానికి వెళ్లాడు. గుంతలో లోతు ఎక్కువగా ఉండడంతో అందులో మునిగిపోయాడు. చుట్టుపక్కల వారు గమనించి కాపాడేందుకు ప్రయత్నించి నా ఫలితం లేకపోయింది. కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి స్థానికుల సాయంతో మృత దేహం కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ విద్య, ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయం

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 13: ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయుల సంక్షేమమే టీఎస్ యూటీఎఫ్ ధ్యేయమని అందుకు ఎల్లవేళలా కృషి చేస్తుందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్‌శర్మ అన్నారు. శనివారం టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ నాయకులు సి.తిరుపతయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది కాలంలో ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందని, టీఎస్ యూటీఎఫ్ పక్షాన ఎన్నో సదస్సులు సమావేశాలు నిర్వహించి తీర్మానాలు చేసి ఎన్నో సూచనలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమర్పించామని తెలిపారు. సమావేశంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఎం.లక్ష్మయ్య, సత్యనారాయణరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, పూర్వఅధ్యక్షులు వహీద్‌ఖాన్, జిల్లాకార్యదర్శులు చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో షాపు దగ్ధం

కొల్లాపూర్, ఏప్రిల్ 13: షార్ట్‌సర్క్యూట్ టైలర్ షాపు దగ్ధమైన ఘటన శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో చోటు చేసుకున్నది. స్థానికులు కథనం మేరకు పట్టణానికి చెందిన మహెమూద్ పాత బస్టాండ్ ప్రాంతంలో టైలరింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. శనివారం షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చి మంటలు ఆరేందుకు ప్రయత్నించినా మండలు అదుపులోకి రాలేదు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో షాపులోని మొత్తం సామగ్రి దగ్ధమైంది. దాదాపు రూ.40వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

# చెర్కూర్‌లో దొంగల బీభత్సం..

- పకకాలంలో పదిఇండ్లలో చోరీ
- రూ.2.12లక్షలు, 2తులాల బంగారం అపహరణ

చోరీ జరిగిన ఇంట్లోబీరు వానుప రిశీలిస్తున్న ఎస్సై రవి

వెల్దండ, ఏప్రిల్ 13 : మండలంలోని చెరుకూరులో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు చొరబడి బీభత్సం సృష్టించారు. తాళంవేసి ఉన్న పదిఇండ్లలో కన్నంవేశారు. రూ.2.12 లక్షలు, 2తులాల బంగారం అపహరించుకు వెళ్లారు. గ్రామానికి చెందిన ద్యాప పార్వతమ్మ ఇంట్లో రూ.లక్ష, దొడ్లఅల్లాజి రూ.50 వేలు, గోలి దశరథ 12గ్రాముల బంగారం, రూ.32వేలు, నరేందర్ రూ.10వేలు, గల్ల బుడ్డి, బుర్రరమేశ్‌గౌడ్ 5గ్రాముల బంగారం, రూ.20వేలు, గోలిచంద్రారెడ్డి అల్మారిధ్వంసం, అల్లే మహేశ్ గల్లబుడ్డి, మంగలిబుచ్చమ్మ, దేవయ్య, జంగ య్య ఇండ్ల తాళాలు ధ్వంసం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. చోరీజరిగిన ఇండ్లను సీఐ వి ష్ణువర్ధన్‌రెడ్డి ఎస్సై రవిలు క్లూస్ టీంతో కలిసి పరిశీలించారు. రాత్రి వేళల్లో ఇండ్లకు తాళాలు వేసి ఇండ్లపైన పండుకోవద్దని సూచించారు. సొమ్ములు, డబ్బులు ఇండ్లలో పెట్టొదన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

WANTED
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# మార్కెట్‌లోనే ధాన్యం విక్రయించాలి

- జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 13: రైతులు ధాన్యాన్ని మార్కెట్‌లోనే విక్రయించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి తెలిపారు. శనివారం నాగర్‌కర్నూల్ మార్కెట్‌కు 112.20 క్వింటాళ్ల వేరుశనగ, 2.50 క్వింటాళ్ల మినుములు, 34 క్వింటా సన్న రకం వరి ధాన్యం, మొక్కజొన్న విక్రయానికి వచ్చినట్లు తెలిపారు. వేరుశనగ గరిష్ఠంగా రూ.6,869, కనిష్ఠంగా రూ.4,579 ధర పలికినట్లు తెలిపారు. అలాగే మినుములు గరిష్ఠంగా రూ.9,659, కనిష్ఠంగా రూ.9,659, మొక్కజొన్న గరిష్ఠంగా రూ.2,212, కనిష్ఠంగా రూ.1,888, సన్నరకం వరి గరిష్ఠంగా రూ.2,232, కనిష్ఠంగా రూ.2,126ధర పలికినట్లు తెలిపారు. రైతులు పండించిన పంటను దళారులకు విక్రయించి నష్టపోకుండా వ్యవసాయ మార్కెట్‌లో విక్రయించి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని సూచించారు.

# కరాటేలో విద్యార్థులు రాణించాలి

విద్యార్థులకుప్రశంసాపత్రాలుఅం దజేస్తున్నప్రిన్సిపాల్

చారకొండ, ఏప్రిల్ 13 : విద్యార్థులు చదువుతో పాటు కరాటేలో రాణించాలని కరాటేక్లబ్ ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణయ్య, న్యూహరిజోన్ ప్రిన్సిపాల్ జాన్‌హైడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో న్యూహరిజోన్ పాఠశాలలో విద్యార్థులో కరాటే పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో కరాటేచాలా అవసరమన్నారు. కరాటే ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మాస్టర్ గోపిలక్పతి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సైబర్‌నేరాలపైఅవ గాహనకల్పి స్తున్న ఎస్సై రామన్‌గౌడ్

- ఎస్సై రామన్‌గౌడ్

పెంట్లవెల్లి, ఏప్రిల్ 13: ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రామన్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు ప్రజలకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలతోపాటు, దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు తమ మొబైల్‌కు ఫోన్ చేసి బ్యాంక్ ఖాతాకు సంబంధించిన ఓటీపీ చెప్పాలంటే వివరాలు ఇవ్వొద్దన్నారు. రాత్రివేళ ఆరుబయట నిద్రించే వారు ఇండ్లకు తాళాలు వేసి నిద్రించాలన్నారు. ఇతర గ్రామాలకు వెళ్లేవారు ఇంటి పక్కల వారికి సమాచారం ఇచ్చి వెళ్లాలన్నారు. ముఖ్యంగా బంగారు ఆభరణాలతో పాటు నగదును ఇంట్లో పెట్టుకోకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. తమ వీధులో అనుమానిత వ్యక్తులు తిరుగుతుంటే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాసులు, విష్ణుమూర్తి, కురుమయ్య, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

# బీపీ మండల్‌కు ఘన నివాళి

బీపీ మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యాదవ జాగ్రతిసేన నాయకులు

కొల్లాపూర్, ఏప్రిల్ 13: యాదవ జాగృతి సేన ఆధ్వర్యంలో శనివారం ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ 43వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల్ చిత్రపటానికి బీసీ సంఘం నాయకులు బరిగేల వేణుగోపాల్‌యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయాల్లో 50శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యాదవ జాగృతి సేన అధ్యక్షుడు విష్ణుమూర్తియాదవ్, నాయకులు రాముడుయాదవ్, మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దెల రామదాసు, కొల్లాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకునమోని రాముయాదవ్, రాముడుయాదవ్, సాయిలుయాదవ్, శేఖర్‌యాదవ్, చంద్రయ్యయాదవ్, మాదాసి కురువసంఘం నా యకులు ధర్మయ్య, మేకల భాస్కర్‌యాదవ్, మహేశ్ యాదవ్, టీఎన్జీవో జిల్లాసహాధ్యక్షుడు సత్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు.

# సీసీకెమె రాలతో నేరాల నియంత్రణ

సమావేశంలో మాట్లాడుతున్నఎస్సై జ గన్‌మోహన్

లింగాల, ఏప్రిల్ 13 : నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహద పడుతాయని ఎస్సై జగన్‌మోహన్ అన్నారు మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వ్యాపారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు ప్రాముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. అన్నారు. వాటి ఏర్పాటుకు వ్యాపారులు సహకరించాలని కోరారు. వేసవి కాలంలో ఆరుబయట నిద్రించవద్దని అదే విధంగా శుభకార్యాలకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లోకి ఎవరైన కొత్త వాళ్లు కన్పిస్తే 100 నెంబర్‌కు గాని పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

# మెగా వైద్యశిబిరం విజయవంతం

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

బిజినేపల్లి, ఏప్రిల్ 13: మండలంలోని వట్టెం జెడ్పీ ఉన్నతపాఠశాలలో శనివారం కిష్టమ్మ,రాఘవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్, హైదరాబాద్ యశోదా దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. శిబిరంలో గుండె, ఎముకలు, గర్భాశయ, స్త్రీ, పిల్లల, గ్యాస్ట్రిక్ తదితర వైద్య నిపుణులు రోగులను పరిశీలించి మందులు అందజేశారు. శిబిరాన్ని ప్రారంభించిన ట్రస్ట్ నిర్వాహకులు సందడి ప్రతాప్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో దశాబ్ద కాలంగా సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యశోదా దవాఖాన జీఎం శ్రీనివాస్, వైద్యశిబిరం సమన్వయకర్త శ్రీధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్యసేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, హెచ్ఎం తిరుపతయ్య, సురేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, జయ్‌పాల్‌రెడ్డి, భాస్కరాచారి, ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, అమృతరెడ్డి పాల్గొన్నారు.

జెండావిష్కరిస్తున్న నాయకులు